


భారత్

# ప్రతినిధి

తెలుగు దిన పత్రిక









సంపుటి: 3 సంచిక: 298 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు శుక్రవారం, 21 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 298 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR FRIDAY, 21 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI




### పంటల బీమా విషయంలో

## రైతులు త్వరపడాలి

బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి రైతు బీమా రక్షణ పొందాలి

అసెంబ్లీ వేదికగా రైతులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు



### వికసిత్ భారత్ నిర్మాణంలో

## దక్షిణాది కీలకం

ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది

దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం

సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు.



### అరణ్యానికి సాంకేతిక

## రక్షణ కవచం

అడవిలో ప్రతి కదలికపై నిఘాకు అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

కర్ణాటక నమూనా అటవీ పరిరక్షణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి

ప్రతి అంగుళం అడవిని పరిరక్షించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థ

ఈ-గస్తు తరహా మొబైల్ యాప్‌తో వ్యవస్థలో జవాబుదారీతనం

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

### హాజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు




### మత్స్యకారుడి ఆయూకీ కోసం

## గాలింపు ముమ్మరం

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



అమరావతి సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్టుగార్డ్ సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని సూచించారు. ఈనెల 16న 8 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లగా.. సముద్ర తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో అప్పన్న గల్లంతయ్యారని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన మత్స్యకారుల పరిస్థితిపైనా అనిత ఆరా తీశారు. గల్లంతైన అప్పన్నను క్షేమంగా గుర్తించి కుటుంబసభ్యుల వద్దకు చేర్చేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించాలని ఆదేశించారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



### తెలంగాణలో 22ఎ సెక్షన్

## దుర్వినియోగం

### రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

హైదరాబాద్: తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఅం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.



## మంత్రి పొంగులేటి భారీ అవినీతి

చర్చకు సవాల్ చేసిన బిజెపి నేత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోసం ఎదురుచూపు

హైదరాబాద్: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు.

## ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత

### అడ్డుకుని దేవరుప్పలకు తరలించిన పోలీసులు



జనగామ: మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాలువ బాట కార్యక్రమంతో జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలోని దేవరుప్పుల, కొడకండ్ల మండలకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన కాలువ బాటను సింగరాజుపల్లి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల ధర్నా చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ధర్నా చేస్తున్న ఎర్రబెల్లిని అరెస్ట్ చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కి తరలించారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ తరఫున ఉద్యమిస్తామన్నారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



### సమస్యల పరిష్కారమే అసలైన

## సమాఖ్యవాదం

దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత

పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు.

## పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

అమరావతి:ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అనిశ్చిత వర్షపాతం పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమా విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటల బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ వేదికగా పిలుపునిచ్చారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో అంచనా వేయలేమని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం వంటి పరిస్థితుల్లో రైతుకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. రైతులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.

**రైతుపై ప్రీమియం భారం చాలా స్వల్పమే**

పంటల బీమా కోసం రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటా చాలా తక్కువగా ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రాంతం, పంటను బట్టి రైతు వాటా మారుతుందని, కొన్ని ప్రాంతాల్లో రైతు చెల్లించాల్సిన మొత్తం అత్యంత స్వల్పంగా ఉందన్నారు. మిగిలిన ప్రీమియం భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని వివరించారు. స్వల్ప మొత్తాన్ని చెల్లించడం ద్వారా పంట నష్టం సంభవించినప్పుడు బీమా రక్షణ పొందే అవకాశం ఉన్నందున రైతులు దీనిని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

**ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

పంటల బీమా నమోదును కేవలం వ్యవసాయ శాఖ కార్యక్రమంగా చూడకుండా ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, పంటల బీమా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్హులైన రైతులందరూ బీమా నమోదు చేసుకునేలా ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమాను తేలికగా తీసుకోవద్దు. ఈ నెలాఖరు వరకే అవకాశం ఉంది. చివరి రోజు వరకు వేచి చూడకుండా ప్రతి రైతు వెంటనే నమోదు చేసుకోవాలి. స్వల్ప ప్రీమియంతో లభించే బీమా రక్షణను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

**హాజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు**

మహాబలిపురం: హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ( సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నారు. సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించారు కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

## సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం



మహాబలిపురం: కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం



చెన్నై: వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది ప్రాంతం కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. కేంద్ర - రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ఏపీ సీఎం సూచించారు. గురువారం తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందని ఆయన గుర్తు చేశారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సంస్థలు.. 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు. కుప్పం మీదుగా బు÷-లలెట్ ట్రైన్ నడపాలని పేర్కొన్నారు. రాజధాని అమరావతి - బెంగళూరు - చెన్నై నగరాలను అనుసంధానించేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానిం చాలనీ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్ ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

రాజధాని

అమరావతికి చట్టబద్ధ రాజధాని హోదా సాధించామని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేశారు. వనరుల లోటు, సెక్షన్ 56లోని అంశాలను పరిష్కరించాలనీ కేంద్రాన్ని ఆయన కోరారు. దుగ్గరాజుపట్నం పోర్టు, గ్రీ÷నైరీ ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి స్పష్టం చేశారు.

అలాగే కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకుపైగా నీటిని మళ్లించే ప్రతిపాదన ఉందన్నారు. గోదావరి - కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గంగా - కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు.

సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారని ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సీనియర్ నాయకుడిగా విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారంటూ సీఎం చంద్రబాబును కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు.

# అరణ్యానికి సాంకేతిక రక్షణ కవచం



అమరావతి: కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న తరహా అత్యాధునిక సాంకేతిక పరిపాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి అంగుళం అటవీ భూమిని సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న అరణ్యారామంలో కర్ణాటక తరహా అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ వ్యవస్థ ద్వారా అడవుల మ్యాపింగ్‌తోపాటు పూర్తి స్థాయిలో వన్యప్రాణుల కదలికలు, అటవీ కార్యకలాపాలపై డిజిటల్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీశాఖ బృందం కర్ణాటకలో మూడు రోజులపాటు పర్యటించింది. కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న ఐటీ విధానాలు, జీఐఎస్, మొబైల్ అప్లికేషన్లు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తదితర వ్యవస్థలపై అధ్యయనం జరిపి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను పవన్ కళ్యాణ్ కి అందజేశారు. తమ పరిశీలనలు, కర్ణాటకలో విజయవంతమైన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన కళ్యాణ్ కర్ణాటకలో సత్ఫలితాలు ఇచ్చిన పలు విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేయాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.ముఖ్యంగా అడవిలో ప్రతి అణువును కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించే విధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు పట్ల శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తి కనబర్చారు. జియో-స్పేషియల్ డ్యాష్‌బోర్డ్, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, కెమెరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల సంఖ్యపై ఎప్పటికప్పుడు విశ్లేషణ, అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాల ట్రాకింగ్, గస్తీ పర్యవేక్షణ, అటవీ అగ్నిప్రమాదాలు, మానవ-వన్యప్రాణి ఘర్షణల పర్యవేక్షణ తదితర కార్యక్రమాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారుఅటవీ సరిహద్దులకు చట్టబద్ధమైన భద్రతగౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గనిర్దేశకత్వంలో, అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ గారి నాయకత్వంలో ఇప్పటికే అటవీ సరిహద్దుల డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రంలో కూడా చేపట్టిన విషయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుర్తు చేశారు. తద్వారా అటవీ సరిహద్దుల చట్టబద్ధతను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు హనుమాన్ ద్వారా ఇప్పటికే మానవ-వన్యప్రాణుల ఘర్షణల నివారణ, విశ్లేషణ వ్యవస్థలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఏఐ ఆధారిత ప్రమాద అంచనా వ్యవస్థలు, వన్యప్రాణుల సంచారానికి సంబంధించిన డ్యాష్‌బోర్డులు సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు.కర్ణాటకతో పరస్పర సాంకేతిక సహకారంఇప్పటికే కర్ణాటక అటవీ శాఖతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం వంటి పలు ఒప్పందాలు చేసుకున్నామని, పరస్పర సాంకేతిక సహకారం దిశగా అడుగులు వేయనున్నట్లు వివరించారు. అందుకోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖల ఆధ్వర్యంలో సంయుక్త సాంకేతిక వర్క్‌షాప్‌లు, పత్రాల మార్పిడి, అవసరం ఉన్న చోట సోర్స్ కోడ్ భాగస్వామ్యం, జీఐఎస్‌లో ఉత్తమ విధానాల మార్పిడి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌కు సంబంధించి వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది



న్యూఢిల్లీ: రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## బార్ అసోసియేషన్‌కు జధ్యాల రవిశంకర్ ఎన్నిక

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో జంధ్యాల రవిశంకర్ ఘన విజయం సాధించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జంధ్యాల రవిశంకర్..ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్యను పూర్తి చేసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్లు, గవర్నర్లకు న్యాయ సలహాదారుగా రవిశంకర్ విశేష సేవలు అందించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో ఆయన వాదనలు వినిపించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో ఆయన వాదనలు వినిపించారు. 2023 నుంచి సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న రవిశంకర్ పలు కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా తరఫున సుప్రీంకోర్టులో వాదించారు. తెలంగాణలోనూ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన పిటిషన్లలో అసెంబ్లీ స్పీకర్ తరఫున జంధ్యాల రవిశంకర్ వాదనలు వినిపిస్తున్నారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

**అడ్మిన్ శ్రీనివాసరెడ్డి నివాసంలో సోదాలు**

హైదరాబాద్: ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో అడ్మిన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగాయి. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంతో పాటు 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి

దర్యాప్తు చేపట్టారు.ఆస్తులు, పత్రాలు ఇతర కీలక ఆధారాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి గతంలో మహేశ్వరం తహశీల్దార్‌గా పనిచేశారు.

## కమిషన్ ల కోసమే 22 ఏ జాబితా

**30శాతం కమీషన్ల వసూళ్లపై జవాబివ్వాలి**

**మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు**




హైదరాబాద్: కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

**ప్రతిరోజూ ఎక్కడో ఓచోట నేరాలు బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు**

హైదరాబాద్: రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో మూల ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు.ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురయిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురిం చిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్ లో పట్ట పగలు జ్యువెల్లరీ షాప్ లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్యప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా ? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫీయా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

భారత్
ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు వార్తలు
శుక్రవారం, 21 ఆగష్టు 2026



# జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**వెలగపూడి / గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : అమరావతి వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల జీరో అవర్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలిచే జర్నలిస్టులు సమాజం లో జరుగుతున్న అన్యాయాలను, ప్రజా సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే కీలక బాధ్యతను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా విలేఖరుల్లో అధిక శాతం మంది అత్యల్ప వేతనాలతో పనిచేస్తున్నారని, సొంత ఇల్లు నిర్మిం చుకోవడం వారికి పెద్ద సవాల్‌గా మారిందని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిలో స్థిరత్వం, నిర్దిష్టమైన పనివేళలు లేకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్డులు, గృహనిర్మాణ పథకాలు వంటి ప్రోత్సాహకాలు జర్నలిస్టుల కుటుంబాలకు సామాజిక భద్రతను కల్పిస్తాయని ఎమ్మెల్యే వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జూబ్లీ హిల్స్ వంటి ప్రాంతాల్లో జర్నలిస్టు కాలనీలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి వర్గాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారి అభ్యున్నతి కోసం కృషి చేసే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు గృహ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో జి.ఓ.నెం. 67, 107 లను తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ జీవోలను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సభ ద్వారా ఆమె కోరారు.

**సోషల్ మీడియాలో మహిళల పై దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి**

శాసనసభ వర్షాకాల సమావేశాల జీరో అవర్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోషల్ మీడియాలో మహిళలపై జరుగుతున్న దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికల ద్వారా మహిళలపై అత్యధిక స్థాయిలో అవమానకర వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననాలు, వేధింపులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రస్తుత లేదా రానున్న శాసనసభ సమావేశాల్లో ప్రత్యేక లఘు చర్చ నిర్వహించాలని సభాపతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాలో మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చట్ట పరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు ప్రభుత్వం మరింత దృఢమైన విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## భూ సమీకరణ వేగవంతం చేయాలి

**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : సి.ఆర్.డి.ఏ రెండవ విడత భూ సమీకరణలో భాగంగా రైతులకు అవగాహన కల్పించాలని, భూ సమీకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. భూ సమీకరణపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. నోటిఫై చేసిన భూముల సమీకరణ ఆవశ్యమని అందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ లు ఎ.భార్గవ తేజ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, సి.ఆర్.డి.ఏ డిప్యూటీ కలెక్టర్ లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించిన డిఈఓ



**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను, ఎఫ్ ఏ వన్ పరీక్ష రాసిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగి ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుండే మంచి మార్కులు సాధించే విధంగా పోటీ తత్వంతో చదవాలన్నారు. ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు డిగ్రీ కళాశాల మంజూరు




రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

23వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరణ

**గుంటూరు, 20 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : వినికిడి లోపం ఉన్న ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు యస్.వెంకటరవనప్ప తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాపట్ల జిల్లా వెదుల్లపల్లి వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారని పేర్కొన్నారు. ప్రస్తుత 2026 – 27 విద్యా సంవత్సరంలో 30 సీట్లతో ఏ.ఐ (AI) సర్టిఫికేషన్ కోర్సుతో బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రధాన సబ్జెక్టుగా) కోర్సును అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఈ నెల 23వ తేదీ నుండి దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. వివరాలకు 9000013633/ 9948372899 పోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## 'ధాయి ఆఖర్' లేఖా రచన పోటీ

### విద్యార్థుల్లో లేఖా రచనపై ఆసక్తిని పెంపొందించేందుకు భారతీయ తపాలా శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లేఖా రచన పోటీ






**గుంటూరు, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : విద్యార్థులు మరియు యువతలో లేఖా రచన పట్ల ఆసక్తిని పెంపొందించడం, భావాలను సృజనాత్మకంగా వ్యక్తపరిచే అలవాటును ప్రోత్సహించడం, ఉత్తరాల ద్వారా మానవ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా భారతీయ తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన "ధాయి ఆఖర్" లేఖా రచన పోటీ నిర్వహించబడుతోంది. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఈ–మెయిల్ వంటి ఆధునిక సమాచార సాధనాల వినియోగం పెరిగిన నేపథ్యంలో, చేతిరాత ఉత్తరాల ప్రాధాన్యతను. వాటిలోని ఆత్మీయతను యువతకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యం తపాలా శాఖ ఈ పోటీని నిర్వహిస్తోంది. ఈ పోటీలో విద్యార్థులు మరియు యువతలో ఆసక్తి ఉన్న వారు 'ూ ాప్వత్ శీ వీశ్ప్రవతీ ఝుతీప్త : వీఎ్రాతీశీఎఱంవ్ శీ్రాతీశీవష్ చీఫ్బతీవ' అంశంపై తమ ఆలోచనలు, భావోద్వేగాలు, అనుభవాలను లేఖ రూపంలో వ్యక్తపరచవచ్చు. మంచి భాషా పరిజ్ఞానం, సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, లేఖా రచనా విధానం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఉత్తమమైన లేఖలను ఎంపిక చేస్తారు. "ధాయి ఆఖర్" లేఖా రచన పోటీ ద్వారా లేఖ రాయడం ఒక కళ మాత్రమే కాకుండా, మన భావాలను హృదయపూర్వకంగా ఇతరులకు చేరవేసే అందమైన మాధ్యమం అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోంది. గుంటూరు డివిజన్ పరిధిలోని విద్యార్థులు మరియు యువత ఈ పోటీలో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోటీకి సంబంధించిన అంశం, అర్హతలు, లేఖ పరిమాణం, వయస్సు విభాగాలు, చివరి తేదీ (31 అక్టోబర్ 2026), బహుమతులు మరియు ఇతర నిబంధనలు తపాలా శాఖ మార్గదర్శకాల ప్రకారం ఉంటాయి. ఆసక్తి ఉన్న వారు సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. 31 అక్టోబర్ 2026 తర్వాత పోస్ట్ చేసే లేఖలు స్వీకరించబడవు, లేఖలను పోస్ట్ ఆఫీసు ద్వారా పంపాలని, మరిన్ని వివరాలకు ుుు.ఱఅసఱఞజూశీర్.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ను సందర్శించవచ్చు అని గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య తెలిపారు.

## బ్రైట్ హారిజాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : బ్రైట్ హారిజాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. పట్టాభిపురం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ షాదీఖానా లో జాబ్ మేళా నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ ఎఫైర్స్ సలహాదారు అహ్మద్ షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. మొత్తం 53 కంపెనీలు హాజరై దాదాపు 2500 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, షార్ప్ ఇండియా సీఈవో బాజీ, బ్రైట్ హారిజాన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.కే.ఎస్ మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించడం ఆనం దంగా ఉందని షరీఫ్ తెలిపారు. అదేవిధంగా 10, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన వారికి అర్హత ప్రాతిపదికన ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని మొహిద్దిన్ చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం నిరంతరం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయం : జిఎంసి కమిషనర్



రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

23వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరణ

**గుంటూరు, 20 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : వినికిడి లోపం ఉన్న ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు యస్.వెంకటరవనప్ప తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాపట్ల జిల్లా వెదుల్లపల్లి వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారని పేర్కొన్నారు. ప్రస్తుత 2026 – 27 విద్యా సంవత్సరంలో 30 సీట్లతో ఏ.ఐ (AI) సర్టిఫికేషన్ కోర్సుతో బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రధాన సబ్జెక్టుగా) కోర్సును అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఈ నెల 23వ తేదీ నుండి దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. వివరాలకు 9000013633/ 9948372899 పోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం : ఏఐఎస్ఎఫ్



**గుంటూరు, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని AISF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ జీ స్పష్టం చేశారు. విద్యారంగంలో 'మార్పు రావాలి–మార్పు కావాలి' నినాదంతో పట్టాభిపురం వివేకానంద విగ్రహం వద్ద AISF ప్రదర్శన చేపట్టింది. లోకేశ్ మంత్రిపీఠం ఎక్కి ప్రభుత్వం విద్యకు శవ పేటిక కడుతున్నారని నాసర్ జీ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 5 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బండి సాహితీ రెడ్డి ట్రస్టు సేవలు స్ఫూర్తిదాయకం

### గోల్కొండ హోటల్స్ అండ్ రిసార్ట్స్ చైర్మన్ నడికట్టు రామిరెడ్డి



**గుంటూరు, 20 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్** : తమ ఏకైక కుమార్తె సాహితీ రెడ్డి అకాల మరణం దుఃఖాన్ని దిగమింగి చిరకాలంగా తమకున్న దానిలో ఆమె జ్ఞాపకార్థం కోట్లాది రూపాయలు సమాజ హిత కార్యక్రమాలకు ఖర్చు చేయటం అశోక్ రెడ్డి సుధావాణి దంపతులు ఎంతోమందికి స్ఫూర్తిదాయకులని ప్రముఖ వ్యాపారవేత్త, హైదరాబాద్ గోల్కొండ హోటల్స్ అండ్ రిసార్ట్స్ చైర్మన్, సంఘ సేవకులు నడికట్టు రామిరెడ్డి పేర్కొన్నారు. బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక స్తంభాలగరువు రెడ్డి బాలికల వసతిగృహం బాలికల వసతిగృహం బండి సాహితీ రెడ్డి సమావేశ మందిరంలో కీర్తిశేషులు సాహితీ రెడ్డి నిలువెత్తు చిత్రపటాన్ని పారిశ్రామికవేత్త రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సుధావాణి అశోక్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ సాహితీ చిన్న వయసు నుండే సమాజంలోని అనగారిన వర్గాల పట్ల ఆర్ద్రతగా ఉండేదని వారి కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉండేదని చెప్పారు. ఆమె జ్ఞాపకం గత పది సంవత్సరాలుగా రెడ్డి బాలుర బాలికల వసతి గృహానికి కావలసిన నిర్మాణాలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, సమావేశ మందిరాలు వంటి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువు కోసం లక్షలాది రూపాయలు స్కాలర్షిప్లు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుముల కోటిరత్నం, ఉడుముల శ్రీనివాసరెడ్డి మాజీ కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి, ఉడుముల శివారెడ్డి, భరత్ రెడ్డి, సంజీవరెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ దోమలు దినోత్సవ అవగాహన ర్యాలీ

### సమాజ భాగస్వామ్యం తోనే దోమలను అరికట్టవచ్చు : డా. దీపికా



**కొత్తవలస, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం పి.హెచ్.సి వియ్యం పేట లో వైద్యాధికారులు డా. దీపికా, డా. పావని ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు, ఏ. ఎన్.ఎమ్ లు, ఆశ వర్కర్స్ తో ప్రపంచ దోమలు దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. 'జీరో మాస్కిటో జీరో మలేరియా' ఫైట్ ది బైట్ సేవ్, స్టాప్ మాస్కిటో స్టాప్ డిసీజెస్ దోమలు నిర్మూలన మనందరి బాధ్యత అని నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేశారు. ఈఓ నరసింహారావు, పి.హెచ్ ఎన్.జగదాంబ, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్. ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, యు.డి.సి. సురేష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు లు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : అనగాని శివప్రసాద్



**చెరుకుపల్లి, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్వచ్ఛంద సంస్థలు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అందించే ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పిలుపునిచ్చారు. కావూరు గ్రామంలో డాక్టస్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ మరియు తుమ్మల అమరేంద్ర జ్ఞాపకార్థం, హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో మమోగ్రఫీ, గర్భాశయ స్కానింగ్, పాప్ స్మియర్, ఊపిరితిత్తులకు సంబంధించిన కీలక పరీక్షలను ప్రజలకు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడాలి శ్రీనివాసరావు, సుఖవాసి వాసు, చెల్లి జ్యోతి రవికుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బృందావన్ గార్డెన్స్ రోడ్ విస్తరణ పనులు పరిశీలించిన కమిషనర్



**గుంటూరు, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బృందావన్ గార్డెన్స్ రోడ్ విస్తరణ పనులు పూర్తి కానున్నందున వెంటనే రోడ్ నిర్మాణ పనులకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బృందావన్ గార్డెన్స్ రోడ్ విస్తరణ పనులను, పట్టాభిపురం మెయిన్ రోడ్ లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్నిపరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ విస్తరణ పనులు చివరి దశకు వచ్చినందున తక్షణం రోడ్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే కొన్ని పాయింట్స్ లో విద్యుత్ స్థంబాలు షిఫ్ట్ చేయడానికి సిపిడిసిఎల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. డ్రైన్ నిర్మాణం పెండింగ్ ఉన్న ప్రాంతాల్లో 2 రోజుల్లో పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. కల్వర్ట్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణ చేయాలని, ఎమినిటి కార్యదర్శులు, ఏఈ నాణ్యతపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అనంతరం పట్టాభిపురం మెయిన్ రోడ్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, బిల్డింగ్ మ్యాప్, సెట్ బ్యాక్, సెల్లార్లను ను తనిఖీ చేసి, నిర్మాణ వ్యర్థాలను రోడ్ల మీద నుండి తొలగించాలన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ విష్ణు, డిఈఈ వెంకటరమణ, ఏడీహెచ్ శాంతి, ఏసిపీ రెహ్మాన్, ఎస్-ఎస్ సోమశేఖర్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ అభివృద్ధికి కూటమి పెద్దల సహకారం హర్షణీయం

### సీఎం, డిప్యూటీ సీఎం, బిజెపి పివిఎన్ మాధవ్ కి ధన్యవాదాలు తెలియజేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్



**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బ్రాహ్మణ కార్పొరేషన్ అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అపము ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి ఓటమి పెద్దలకి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేసి, ఆగస్టు 20వ తేదీ నాటికి 12 సంవత్సరాల పూర్తయిందన్నారు. 2014న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో బ్రాహ్మణ సంక్షేమం కోసం తొలిసారిగా రూ.25 కోట్ల నిధులను కేటాయించారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం సంస్థాగతంగా బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి నేటికీ 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని నేటికి రూ.270 కోట్ల టర్నవర్ తో నేటికీ క్రెడిట్ సొసైటీ సభ్యత్వాలు 82,000 మంది, సభ్యుల యొక్క డిపాజిట్లు 77 కోట్ల రూపాయలుతో, అదేవిదంగా మెంబర్స్ యొక్క లోన్లు రూ.112 కోట్లతో దిగ్విజయంగా ముందుకు సాగుతూ ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఏకైక సంస్థ బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు అనుబంధ సంస్థ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ. గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019-2024 మధ్యకాలంలో మన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తూ మన కార్పొరేషన్ కు రావాల్సిన నిధులన్నీ కూడా దారి మళ్లించి బ్రాహ్మణులకు ద్రోహం చేసిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. తన స్వార్థపూరితమైన రాజకీయం కోసం మన బ్రాహ్మణ కార్పొరేషన్ నిధులను కూడా నవరత్నాలుకు మళ్లించి బ్రాహ్మణులకు రావలసిన పథకాలన్నీ కూడా నిర్వీర్యం చేసిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. మరల 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బ్రాహ్మణ సోదరులను దృష్టిలో పెట్టుకొని మరలా బ్రాహ్మణ కార్పొరేషన్ కు, కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానని గంగాధర్ తెలియజేశారు.

# గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి సామ్నా కృతజ్ఞతలు

**గుంటూరు, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సమస్యలను ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రస్తావించి, జర్నలిస్టుల పక్షాన గళమెత్తిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (SSAMNA) గుంటూరు జిల్లా కమిటీ తరఫున అధ్యక్ష కార్యదర్శి రోళ్ళ రఘునాథ్ రెడ్డి, సిహెచ్. శ్రీనివాస్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి వెలగపూడిలో జరుగుతున్న శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా జీరో అవర్లో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న కీలక పాత్రను ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేయడం అభినందనీయమని సామ్నా గుంటూరు జిల్లా కమిటీ పేర్కొంది. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు పరిమిత ఆదాయంతో కుటుంబాలను పోషిస్తూ, సొంత ఇల్లు నిర్మించుకోవడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరడం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన హౌసింగ్ కాలనీలను ప్రస్తావిస్తూ, విభజిత ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు గృహ సౌకర్యం కల్పించేందుకు గతంలో జారీ చేసిన జి.ఓ. నెం. 67, 107లను అమలు చేయాలని ఎమ్మెల్యే కోరడం హర్షణీయం అని సామ్నా పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అర్హత కలిగిన, ముఖ్యంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సామ్నా గుంటూరు జిల్లా కమిటీ కోరింది.

# సంక్షేమమంటే కుటుంబానికి భరోసా : ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర ఏళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల కలిగే లబ్ధి గురించి అసెంబ్లీ సాక్షిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ వివరించారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. సంక్షేమం అంటే కేవలం డబ్బు పంచడమే కాదని, ఒక కుటుంబానికి భరోసా కల్పించడం అని స్పష్టం చేశారు. బిడ్డల భవితకు అందించే నమ్మకంగానూ, అన్నదాతల పంటకు ధైర్యంగానూ, మహిళ ఆర్థిక స్వావలంబనగానూ ను సంక్షేమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. వైసీపీ పాలనలో నవరత్నాల పేరిట నవ మోసాలు చేశారని విమర్శించారు. సంక్షేమం పేరిట సంక్షోభం తీసుకొచ్చారని తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానాలను కేవలం హామీల అమలుగానే కాకుండా పరిపాలన బాధ్యతగా కూటమి ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బాటలు వేసే విధంగా అమలు చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో రూ. 2 వేల పింఛన్ ను రూ.3 వేలకు పెంచేందుకు నాలుగు సంవత్సరాల సమయం పట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకేసారి నాలుగు వేలు పింఛన్ అందిస్తోందని తెలిపారు. ఆనాడు పింఛన్లను వాలంటీర్లతో పంపిణీ చేసి ప్రజాధనాన్ని వృథా చేస్తే ప్రస్తుతం సచివాలయ సిబ్బంది ద్వారా జవాబుదారీతనంతో ఒకటో తేదీనే ఇంటి వద్దకే అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పేరిట విద్యార్థులను దగా చేస్తే ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా విప్లవానికి నాంది పలుకుతూ ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు తల్లికి వందనం ద్వారా అమలు చేస్తున్నామన్నారు. దీపం పథకం కింద 4. 57 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించడం,స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ ఇప్పటివరకు 87 కోట్ల మందికి లబ్ధి చేకూర్చామని ఆయన తెలియజేశారు.

# మార్గదర్శకులుగా సీనియర్ సిటిజెన్లు

### సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చాగంటి పరమేశ్వర రెడ్డి



**గుంటూరు, 20 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జీవితానుభవాల సారాన్ని భావితరాలకు అందించడంలో సీనియర్ సిటిజెన్లు సమాజానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని రాష్ట్ర సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చాగంటి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాడీపేట కార్యాలయంలో ఇటీవల మరణానంతరం నేత్రదానం చేసిన కస్తూరి లక్ష్మి రంగ, బందా ఆదిత్య ల కుటుంబ సభ్యులు కేఆర్ కే శర్మ బందా శశిధర్ లను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ప్రజా ఆలోచనా వేదిక కన్వీనర్ వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ భారత దేశంలో రక్తదానం, నేత్రదానం, అవయవ, దేహదానంల పై ప్రజలను జాగ్రత్త పరచవలసిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సీనియర్ సిటిజనులపైనే ఎక్కువగా ఉన్నదని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యు వి వి రత్నసాగర్ మాట్లాడుతూ సమాజ హిత కార్యక్రమాల అమలులో తమ అసోసియేషన్ నిరంతరం పాలుపంచుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏఎంజి ఉమామహేశ్వరరావు జిల్లా కార్యదర్శి ఏల్చూరి రాంబాబు, కోశాధికారి కోటంరాజు కామేశ్వరరావు, మహిళా కన్వీనర్ సుబ్బాయమ్మ, మధుసూధన రావు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై సమన్వయ సమావేశం



**గుంటూరు, 20 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, అనధికార పార్కింగ్ను నియంత్రించడం, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టే అంశాలపై గురువారం గుంటూరు ట్రాఫిక్ డిఎస్పి ఆఫీసులో సమన్వయ సమావేశం నిర్వహించారు. గుంటూరు టౌన్ ట్రాఫిక్ డివిజన్ డీఎస్పీ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ, వెస్ట్ ట్రాఫిక్ సీఐలు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొని నగరంలోని ప్రధాన రహదారుల్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలు, అనధికార పార్కింగ్పై సమీక్షించారు.

1. రింగ్ రోడ్ - ఐటీసీ, డాన్ బాస్కో సమీపంలో
2. గుజ్జనగుండ్ల
3. కలెక్టరేట్ రోడ్ - పోలీస్ పెట్రోల్ బంక్, రమేష్ హాస్పిటల్ ఎదురుగా
4. జీటీ రోడ్ - ఐటీసీ సమీపంలో
5. చిలకలూరిపేట రోడ్
6. కుందుల రోడ్ - కమ్మ హాస్టల్ సమీపంలో
7. పట్టాభిపురం చర్చి
8. అమరావతి రోడ్ - ఫంక్షన్ హాల్ ఎదురుగా
9. ఏసీ కాలేజ్ రోడ్
10. ఆర్టీసీ బస్ స్టాండ్

పై ప్రాంతాల్లో కాలేజీ బస్సులు, గూడ్స్ టెంపోలు, ప్రైవేట్ అంబులెన్సులు, ట్రావెల్ బస్సులు, కార్లు, క్రేన్లు, జేసీబీలు, ఇసుక లోడ్ వాహనాలు తదితర వాహనాలను రహదారులపై అనధి కారికంగా నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా అంబులెన్సుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హోటళ్ల ముందు ట్రావెల్ కార్లు, ఇతర వాహనాలను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గుంటూరు నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్ కారణంగా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ పోలీసులు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరంలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అనధికార పార్కింగ్పై కఠిన చర్యలు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ బి. శ్రీనివాసరావు, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య, గుంటూరు ఈస్ట్ అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి రెహమాన్, గుంటూరు వెస్ట్ అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి జాకిరా, ట్రాఫిక్ ఎస్ఐలు, ఆటో యూనియన్ ప్రతినిధులు, కాలేజీ బస్సులు, గూడ్స్ టెంపోలు, ప్రైవేట్ అంబులెన్సులు, ట్రావెల్ బస్సులు, కార్లు, క్రేన్లు, జేసీబీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్‌ల విలీనంపై అపోహలు తగవు

## నైపుణ్య శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన

## కార్మికశాఖ మంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,ఆగస్ట్20 :** ఇటీవల స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీనంపై నెలకొన్న అపోహలకు మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనంపై కొందరు అపోహలు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పాలిటెక్నిక్‌లను మరింత అప్‌గ్రేడ్ చేసి, విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందించాలనే ఉద్దేశంతోనే వాటిని స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. బ్లూ కాలర్ ఉద్యోగాల్లోనూ తెలంగాణ యువత ముందుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్లు, సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగానే కొనసాగుతారని, వారి సర్వీసు భద్రతకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. డిప్యూటేషన్, బదిలీల విధానంలోనూ ఎలాంటి మార్పులు ఉండవని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసినప్పటికీ పాలిటెక్నిక్ ఫీజుల్లో ఎలాంటి మార్పు ఉండదని, విద్యార్థులు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ పొందే విధానం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే పాలిసెట్‌ను కూడా కొనసాగిస్తామని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, లెక్చరర్లకు విలీనంతో మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విద్యార్థులకు రూ.2 వేల స్టైఫండ్ అందించే అంశంపై కూడా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. వరంగల్‌లో విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకుని బదిలీ చేశామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలిటెక్నిక్ కాలేజీలను పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనల వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని ఆరోపించిన మంత్రి.. రాజకీయ పార్టీల తప్పుడు ప్రచారాన్ని విద్యార్థులు, ఉద్యోగులు నమ్మవద్దని సూచించారు. శక్తి శాఖ పేరును కార్మిక శాఖగా

కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తున్నాయని, శాఖ పేరులో 'కార్మిక' పదం కూడా ఉండేలా మార్పులు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు.

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి

## రెవెన్యూ శాఖలో అక్రమాలు.. సెక్షన్ 22ఏ పేరిట దుర్వినియోగం

## 30% కమీషన్ల దందాపై రిటైర్డ్ జడ్జితో విచారణకు చొరవ చూపండి

## కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 20 :** 'తెలంగాణ రెవెన్యూ శాఖలో అడ్డగోలు అవినీతి కొనసాగుతున్నది. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ జాబితా పేరిట అక్రమార్జనకు సాధనంగా వాడుకుంటున్నారు. ఈ విషయంపై తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి' అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాహుల్‌గాంధీకి గురువారం ఆయన బహిరంగ లేఖ రాశారురెవెన్యూశాఖ పరిధిలో జరుగుతున్న ఈ భూదందాపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించాలని, విచారణ పూర్తయ్యే వరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ, నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవడానికి ఉద్దేశించిన సెక్షన్ 22ఏను ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టించి, ప్రజల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడటానికి వాడుకుంటున్నారని విమర్శించారు. ఎంతో విలువైన భూములున్న జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, నిజాంపేట్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మలాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అనుమతులున్న వేలాది ప్రైవేట్ ఆస్తులను ఏకపక్షంగా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. నిషేధిత జాబితా నుంచి భూమి లేదా ఆస్తి పేరును తొలగించడానికి దళారులు మారెట్ విలువలో ఏకంగా 30 శాతం వరకు కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలో 40 వేల ఎకరాలను 22ఏ జాబితాలో చేర్చారని మంత్రి కోమటిరెడ్డి 4 నెలల క్రితమే బహిరంగంగా చెప్పినా, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

### జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి

ప్రజా ప్రయోజనార్థం జిల్లాలవారీగా 22ఏ నిషేధిత భూముల జాబితాను ఆన్‌లైన్ వేదికగా పబ్లిక్ డొమైన్‌లో పారదర్శకంగా ఉంచాలని హరీశ్‌రావు తన లేఖలో డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిసరాల్లో ఉన్న విలువైన భూములపై వివాదాలు సృష్టించి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 నిష్పత్తిలో జాయింట్ డెవలప్‌మెంట్ ఒప్పందాలు చేసుకోవాలని ఆ భూముల యజమానులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 22ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన ప్రతి ఒక్కరి భూమి వివరాలపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర కమిషన్‌తో విచారణ జరిపించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఏ అధికారి ఆదేశంతో ఏ ఆస్తిని నిషేధిత జాబితాలోకి తెచ్చారు? మళ్లీ ఎలా తొలగించారు? ఈ క్రమంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కోరారు. దశాబ్దాల క్రితమే అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) కింద క్రమబద్ధీకరించిన భూములను, చెల్లుబాటయ్యే రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉన్న ప్రైవేట్ పట్టీలను మళ్లీ 22ఏలో పెట్టి యజమానులను నరకయాతనకు గురిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు 'భూమాత' తెస్తామని చెప్పిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులను లాక్కొనే రాబందులా మారిందని విమర్శించారు. తమ ఆరోపణలు అబద్ధమైతే వెంటనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్వతంత్ర విచారణకు ఆదేశించి నిజాయితీ నిరూపించుకోవాలని, లేనిపక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టంచేశారు.

# ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత

## అడ్డుకుని దేవరుప్పలకు తరలించిన పోలీసులు




**జనగామ,ఆగస్ట్20 :** మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాలువ బాట కార్యక్రమంతో జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలోని దేవరుప్పుల, కొడకండ్ల మండలకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన కాలువ బాటను సింగరాజుపల్లి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల ధర్నా చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ధర్నా చేస్తున్న ఎర్రబెల్లిని అరెస్ట్ చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కి తరలించారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ తరఫున ఉద్యమిస్తామన్నారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా తోపులాటలో ఎర్రబెల్లికి నుదుటికి స్వల్పంగా గాయం కావడంతో పోలీసులు దవాఖానకు తరలించి చికిత్స చేయించారు.

# పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేయొద్దు

## 'శక్తి'లో విలీనాన్ని ఉపసంహరించుకోవాలి

## రాష్ట్రంలో పలుచోట్ల పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన



రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' (స్కిల్, హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనీషియేటివ్స్) విభాగంలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు భగ్గుమంటున్నారు. జీవో 97కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. సంజయ్‌గాంధీ మెమోరియల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు గురువారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద విజయవాడ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. వందలాది మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించి హైవేను దిగ్బంధించడంతో ఇరువైపులా 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్థంభించింది. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా విద్యార్థులు వెనక్కి తగ్గకపోవడంతో వారిని తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, పోలీసుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో పోలీసులు విద్యార్థులను బలవంతంగా రోడ్డుపై నుంచి పక్కకు లాగేశారు. ఒకరిద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. పోలీసులు తమపై లాఠీచార్జి చేశారని విద్యార్థులు ఆరోపించారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థులు ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఏఐడీఎస్ఓ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. 'సే నో టు 'శక్తి' అని నినాదాలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ ఆందోళనలు కొనసాగాయి. కాగా, 'విలీనం'తో తమ ప్రయోజనాలకు కూడా విఘాతం కలుగుతుందంటూ అధ్యాపకులు సైతం ఆందోళన చేస్తున్నారు. తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ (టీపీజేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు గురువారం నాలుగో రోజూ కొనసాగాయి.

### లేటరల్ ఎంట్రీ లేకపోతే...

విద్యార్థులు మూడేళ్ల పాలిటెక్నిక్ పూర్తికాగానే 'లేటరల్ ఎంట్రీ' ద్వారా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా ప్రవేశాలు పొందవచ్చు. దీంతో ఎక్కువ మంది విద్యార్థులు పాలిటెక్నిక్‌లో చేరుతున్నారు. 'శక్తి'లో విలీనం తర్వాత లేటరల్ ఎంట్రీ లేకపోతే తమ ఉన్నత చదువులకు ద్వారాలు మూసుకుపోతాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీటెక్‌లో చేరాలనుకుంటే మళ్లీ వెనక్కి వచ్చి ఇంటర్‌లో చేరాల్సి వస్తుందని, దీని వల్ల విలువైన కాలం వృథా అవుతుందంటున్నారు. పాలిటెక్నిక్ పూర్తయిన తర్వాత తమను స్కిల్డ్ లేబర్‌గా వాడుకోవాలని కార్పొరేట్ శక్తులు చూస్తున్నాయని, ఈ కుట్రలో భాగమే పాలిటెక్నిక్ కళాశాలలను శక్తిలో విలీనం చేయాలన్న నిర్ణయమని విమర్శిస్తున్నారు. కోర్సులను ప్రైవేటు వ్యక్తులు రూపొందిస్తే అవి పరిశ్రమల అవసరాలకే పరిమితమవుతాయంటున్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్నందున భవిష్యత్తులో ఫీజులు భారీగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలపై విలీనానికి ముందే స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కాగా, రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయంతో వేలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. వారి పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తున్నామని తెలిపారు.

# జీవో 97 రద్దు చేయాల్సిందే..

## విద్యార్థుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు : కేటీఆర్

## ఫోర్త్‌సిటీ భూముల విలువ పెంపునకే కొత్త నాటకం

## స్టూడెంట్స్ పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్, ఆగస్టు 20 :** స్కిల్ యూనివర్సిటీ కోసం కాంగ్రెస్ సర్కార్ పాలిటెక్నిక్ కాలేజీలకు ఉరి బిగిస్తున్నదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ దుర్మార్గంతో పేదబిడ్డల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే జీవో 97 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోర్త్‌సిటీలోని భూముల విలువ పెంచేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. స్టూడెంట్స్ పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. జనతాగ్యారేజ్‌లా మారిన తెలంగాణ భవన్ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి విమానాలెక్కి లండన్, అమెరికాల్లో చక్కర్లు కొడుతుంటే, కాలేజీల్లో చక్కగా చదువుకోవాల్సిన పిల్లలు రోడ్లపైకి ఎక్కాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి మీడియాతో మాట్లాడారు. పాలిటెక్నిక్ పూర్తిచేసిన విద్యార్థులు బీఈ రాసి ఇంజినీరింగ్ చదివితే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేంది? రేవంత్‌రెడ్డి వనపర్తి కాలేజీలో పాలిటెక్నిక్ చదివి హైదరాబాద్‌కు వచ్చి బీఏ చదవలేదా? అని ప్రశ్నించారు. శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లాలో ఆందోళనకు దిగిన పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతుపట్టి సీఐ రఘుపతి చంపేప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఈ ఘటనపై డీజీపీ స్పందించాలని డిమాండ్ చేశారు. పోలీసు అధికారిని విధుల నుంచి తొలగించాలని కోరారు.

### పైసలపైనే సీఎం రేవంత్ ధ్యాస

గద్దెనెక్కినప్పటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పైసలపై ధ్యాసపెడుతూ విద్యాశాఖను విస్మరిస్తున్నారని ప్రవీణ్‌కుమార్ నిప్పులుచెరిగారు. ఆకునూరి మురళి సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం జీవో 97 జారీ చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు సమస్యలు మొరపెట్టుకున్న పాలిటెక్నిక్ విద్యార్థులను బెదిరించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కండ్లు తెరిచి జీవో 97 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థుల తరఫున బీఆర్ఎస్ ఉ ధృతపోరాటం చేస్తుందని హెచ్చరించారు.

### వీఆర్ఏల కోసం కోర్టును ఆశ్రయిస్తాం

కారుణ్య నియామకాల కింద నియమితులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తామని జీవో 81, 85 జారీ చేసిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం మొండిచెయ్యి చూపుతున్నదని ఆర్ఎస్పీ మండిపడ్డారు. వారి తరఫున ఆందోళనకు ఉపక్రమిస్తామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ప్రకటించారు. గురువారం తెలంగాణభవన్‌లో వీఆర్ఏలు ఆర్ఎస్పీని కలిసి వినతిపత్రం అందించి గోడు వెళ్లబోసుకున్నారు. ఉద్యోగోన్నతుల విషయమై మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తే ఆ జీవోలు చిత్తుకాగితాలతో సమానమని అంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ఆం దోళనకు మద్దతివ్వాలని విజ్ఞప్తిచేశారు. ఇం దుకు ఆయన సానుకూలంగా స్పందించా రు. పార్టీ నాయకత్వంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు.

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

## కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం

## ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు

## అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్20 :** 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి భారీ అవినీతి

## చర్చకు సవాల్ చేసిన బిజెపి నేత

## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోసం ఎదురుచూపు

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు.

# దేశాభివృద్ధికి దక్షిణ రాష్ట్రాలే మూలస్తంభాలు




అవసరం ఉందని నొక్కిచె ప్పారు. 'ఉత్తర భారతదేశంలో నదీ జలాల పంపిణీకి సంబంధించిన 8 సమ స్యల్లో ఐదు బ్రిటిష్ పూర్వకాలం నుంచే కొనసాగుతున్నాయి. ఐదు నెలల క్రితం వీటిపై తుది ఒప్పందం కుదిరింది. బ్రహ్మపుత్ర నుంచి గోదావరి, కావేరివరకు ప్రధాన నదులను అనుసంధానించడం ద్వారా.. రాబోయే వందేళ్ల పాటు దేశం నీటి కొర తను ఎదుర్కొనకుండా చూడవచ్చు. ఈ చౌరవ బహుళ జలమార్గాల ఏర్పాటుకు కూడా దోహదపడు తుంది. ఇంధనం ఆదా అవడమే కాకుండా పర్యావ రణం మెరుగుపడుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో కూడిన రవాణా వ్యవస్థ కూడా ఏర్పడు తుంది' అని తెలిపారు. ఐటీ, ఆటోమొబైల్స్, ఔషధ తయారీ, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో దక్షిణ భారతం కీలకపాత్ర పోషిస్తోందని.. అందుకే భారీ మొత్తంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబ డులు (ఎఫ్డిఐ) ఈ ప్రాంతానికి వచ్చాయని అమి త్ ప్రశంసించారు. 'దక్షిణాది అభివృద్ధి ప్రస్థానం ప్రధానంగా మూడు స్తంభాలపై ఆధారపడి ఉంది. అవి.. అధిక అక్షరాస్యత రేటు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సముద్ర వనరుల వినియోగంలో సాంకేతిక నైపుణ్యం. ఆవిష్కరణలు, ఆదాయ వన రుల పెంపుదలలో దక్షిణాది ప్రజలు, ఇక్కడి ప్రభు త్వాలు ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పారు. ఈ రెండు అంశాల్లో భారతదేశం మొత్తం దక్షిణ భారతం నుంచి స్ఫూర్తి పొందాలి' అని చెప్పారు.

### విభజన సమస్యల పరిష్కారానికి అంగీకారం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తులు. అప్పుల విభజనకు సంబంధించిన విషయాలను కేంద్ర హోం శాఖతో సంప్రదించి పరిష్కరించుకోవడానికి ఇరు రాష్ట్రాలూ అంగీకరించాయని అమిత్షా చెప్పారు. 'మహిళలు, పిల్లలపై అత్యాచార కేసుల వేగవంతమైన దర్యాప్తు, ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు అమలు ద్వారా అత్యాచారం, పోక్సో కేసులను త్వరిత గతిన పరిష్కరించడం వంటివి చాలా సున్నితమైన అంశాలు. వీటిని సీఎంల స్థాయిలో అత్యంత సున్ని తత్వంతో చూడాల్సిన అవసరముంది. పోషకాహార లోపంపై మనం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మాదక ద్రవ్య రహితభారతం తక్షణావసరం. అన్ని ప్రభు త్వాలు, శాఖలు ఈ ఉ ద్యమంలో భాగస్వాములైతే తప్ప.. రాబోయే తరాలను ఈ దుష్ప్రభావం నుంచి కాపాడలేం' అని తేల్చిచెప్పారు. సమావేశంలో తమి ళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ సీఎంలు సి.జో సెఫ్ విజయ్, చంద్రబాబు, డీకే శివకుమార్, వీడీ సతీశన్, తెలంంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నీట్ నుంచి మినహాయించాలి: విజయ్

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో తమిళ నాడు సీఎం విజయ్ రెండు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందుంచారు. వైద్య కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి జాతీయ అర్హత-ప్రవేశ పరీక్ష (నీట్) నుండి తమ రాష్ట్రాన్ని మినహాయించాలన్నారు. ఈ ప్రవేశ పరీక్ష వల్ల గ్రామీణ. నిరుపేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. తమిళనా డులో ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో 12వ తరగతి (ప్లస్ టూ) మార్కుల ఆధారంగానే అడ్మిషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెం టులో ఏ రాష్ట్ర ప్రాతినిధ్యమూ దెబ్బతినని విధంగా చట్టం తేవాలని కేంద్రాన్ని కోరారు. జనాభా స్థిరీకర ణలో విజయం సాధించిన రాష్ట్రాలను దెబ్బతీయరా దన్నారు. జాతీయ లక్ష్యాలను నెరవేర్చిన రాష్ట్రాలను శిక్షించే విధానాలు పనికిరావు. మహిళా రిజర్వేషన్ బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపె డుతూ తెచ్చిన చట్టంపై ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేపడితే పార్లమెం టులో తమ ప్రాతినిధ్యం తగ్గిపోతుందన్న దక్షిణాది రాష్ట్రాల ఆందోళన సముచితమేనన్నారు.

### 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్: డీకే

లోక్సభలో ఇప్పుడున్న 543 స్థానాల్లోనే మహిళ లకు మూడో వంతు రిజర్వేషన్ కల్పించాలని కర్ణా టక సీఎం డీకే శివకుమార్ అన్నారు. ఆ మేరకు కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ప్రత్యేక తీర్మానం ఆమో దించాలని దక్షిణ ప్రాంతీయ మండలికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా గౌరవించాలని, వచ్చే 25 ఏళ్ల పాటు లోక్సభలోని ప్రస్తుత 543 సీట్లనే కొనసాగించాలని సూచించారు.

### కావేరి సమస్యపై చంద్రబాబు సూచన

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశానికి వచ్చే ముందు ఏపీ సీఎం చంద్రబాబు తనతో మాట్లాడా రని శివకుమార్ తెలిపారు. కర్ణాటక, తమిళనాడు కావేరి జలవివాదాన్ని పరిష్కరించుకోవలసి అవస రముందని ఆయన చెప్పారు. 'కర్ణాటక ప్రతిపాది స్తున్న మెకెదాటు ప్రాజెక్టు నుంచి వచ్చే ప్రతి నీటి చుక్కా తమిళనాడు-పుదుచ్చేరిలోని రైతులకు కూడా ఉపయోగపడుతుందని హామీ ఇస్తున్నా. మెకెదాటు ఆనకట్టలో నీటిని నిల్వచేస్తే కర్ణాటక, తమిళనాడుకు అవసరమైనప్పుడల్లా నీరు విడుదల చేయడానికి వీలుం టుంది. జల వివాదాలను సమ ష్టిగా పరిష్కరించుకో వాలి. కృష్ణానదీ జలాల వివా దాన్ని కేంద్రం పరిష్కరించా లి. ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా వ్యతిరేకించడం వల్ల పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం'అని తెలిపారు.

# టీచర్ కోపానికి ఆరేళ్ల బాలుడి బలి

**హోంవర్క్ చేయలేదని కొట్టడంతో దుర్మరణం**

**తరగతి గదిలోనే కుప్పకూలిన చిన్నారి**

**సీసీటీవీ పుటేజీతో బట్టబయలు**

**కేజీహెచ్ వద్ద బంధువుల ఆందోళన**

**ఘటనపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి**



**విశాఖపట్నం:** విద్యాబుద్ధులు నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువే ఆ పసివాడి పాలిట యముడిగా మారింది. అక్షరాలు దిద్దించాల్సిన చేతులే రాక్షసంగా మారి హోంవర్క్ చేయలేదన్న చిన్న కారణంతో ఓ ఆరేళ్ల చిన్నారి ప్రాణాన్ని నిలువునా బలిగొన్నాయి. నగరంలోని వన్టేన్ ప్రాంతంలో చోటు చేకున్న ఈ ఘోర విషాదంస్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. వివ రాల్లోకి వెళ్తే వన్ టౌన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న టీ.కృష్ణప్రసాద్ క్యాటరింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య సాయి లక్ష్మి, ఒక కుమార్తె, ఆరేళ్ల కుమారుడు ప్రణయ్ తేజ్ ఉన్నారు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ప్రణయ్ తేజ్ను వన్ టౌన్ రీడింగ్‌రీమ్ సమీ పంలో ఉన్న లిటిల్ గార్డెన్స్ ప్రైవేట్ స్కూల్లో యూకేజీ చదివిస్తున్నారు. గురువారం ఉ దయం తల్లిదండ్రులు ఎంతో ప్రేమగా ముద్దాడి పాఠశాలకు పంపిన చిన్నారి. సాయంత్రానికల్లా విగతజీవిగా మారు తాడని వారు కలలో కూడా ఊహించలేకపోయారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పాఠశాలలో తరగతులు జరుగుతుండగా, ప్రణయ్ తేజ్ హోం వర్క్ పూర్తి చేయలేదన్న నెపంతో సదరు క్లాస్ టీచర్ తీవ్ర ఆగ్ర హానికి గురైంది. పసివాడని కూడా చూడ కుండా, విచక్షణ పూర్తిగా కోల్పోయి చేతులతో బాలు డిపై బలంగా విరుచుకుపడింది. టీచర్ కొట్టిన దెబ్బల దాటికి తీవ్ర భయాందోళనకు గురైన ఆ చిన్నారి తట్టు కోలేక తరగతి గదిలోనే ఒక్కసారిగా కుప్ప కూలి పోయాడు. అచేతనంగా పడిపోయిన బాలుడిని చూ సి భయాందోళనకు గురైన పాఠశాల సిబ్బంది వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించగా, మార్గ మధ్యంలోనే ఆ పసిప్రాణం కలిసిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

### సీసీటీవీ పుటేజీతో బట్టబయలైన ఉపాధ్యాయురాలి పైశాచికత్వం.....

ఈ అమానుష ఘటనపై పాఠశాల యాజమాన్యం మొదట బుకాయించే ప్రయత్నం చేస్తూ. బాలుడు గ్రౌండ్లో ఆడుకుంటూ ఆకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయాడని తల్లిదండ్రులకు సమాచారం అందిం చి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. అయితే తరగతి గదిలోని సీసీటీవీ దృశ్యాలు బయటకు రావ డంతో పాఠశాల యాజమాన్యం ఆడిన కల్లబొల్లి నాటకాలు పూర్తిగా బట్టబయలయ్యాయి. సదరు క్లాస్ టీచర్ ప్రణయ్ తెజీపై క్రూరంగా దాడి చేయడమే కాకుండా, తరగతిలోని ఇతర అమాయక చిన్నా రులను కూడా తీవ్రంగా కొడుతున్న దృశ్యాలు సీసీటీ నీ పుటేజీలో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వీడియో దృశ్యాలు వైరల్ గా మారడంతో యావత్ ప్రజానీకం, తల్లిదండ్రులు తీవ్ర దిగ్భాంతికి గురయ్యారు. ఉపా ధ్యాయ వృత్తికే మాయని మచ్చ తెచ్చేలా ప్రవర్తించిన ఆ ఉపాధ్యాయురాలి పైశాచికత్వాన్ని చూసి స్థానికులు భగ్గుమన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన టీచర్లే ఇలా రాక్షసుల్లా వ్యవహ రిస్తుంటే పసిపిల్లల భద్రత ఎవరి చేతుల్లో ఉందంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నా రి మృతికి కారణమైన ఉపాధ్యా యురాలితో పాటు ఘటనను దాచిపెట్టేందుకు ప్రయ త్నించిన స్కూల్ యాజమాన్యంపై కఠిన సెక్షన్ల కింద హత్యా నేరం నమోదు చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

### కేజీ హెచ్ వద్ద బంధువుల తీవ్ర ఉద్రిక్తత...

తమ ముద్దుల కుమారుడు ప్రణయ్ తేజ్ ఇకలేడన్న చేదు వార్త తెలియడంతో గేజీహెచ్ ఆసుపత్రి వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు, బంధువులు గుండెలవిసేలా రోదించారు. ఉదయం నవ్వుతూ స్కూల్ వెళ్లిన మా బాబును శవంగా మార్చేశారా. మా బిడ్డ ప్రాణాలు మాకు తెచ్చివ్వండి అంటూ తల్లి సాయి లక్ష్మి, తండ్రి కృష్ణ ప్రసాద్ చేసిన ఆర్తనాదాలు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి చేత కంటతడి పెట్టించాయి. బాలుడి మరణా నికి కారణమైన ఉ పాధ్యాయురాలిని, పాఠశాల కర స్పాండెంట్ను వెంటనే కఠినంగా శిక్షించాలంటూ బంధువులు, స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు బేజీహెచ్ వద్ద బైఠాయించి నిరసన, ధర్నా చేపట్టారు. పాఠశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేయడంతో ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తీసుకెళ్లేది లేదని తేల్చిచెప్ప డంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. బాధితు లతో మాట్లాడి న్యాయం చేస్తామని ఉన్నతాధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించే వరకుత ణఅంఎశీజవతీ నిబాలుడి బంధు వులు స్పష్టం చేశారు.

### పోలీసుల సమగ్ర దర్యాప్తు......

ఘటనపై సమాచారం అందుకున్న వన్టేన్ పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. తరగతి గదిలోని సీసీటీవీ ఫుటేజ్ హార్డ్ డిస్కను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. బాలుడి మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే స్పష్టనువుతా యని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. విద్యార్థు లపై శారీరక హింసను నిషేధిస్తూ సుప్రీంకోర్టు స్పష్ట మైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల వేధింపులు ఆగకపోవడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారు లు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు చేపట్టా లని, పిల్లలపై చేయి చేసుకునే ఉపాధ్యాయులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ఘటనపై నారా లోకేష్ దిగ్భాంతి

విశాఖలోని లిటిల్ గార్డెన్ ప్రైవేట్ పాఠశాలలో ఉపా ధ్యాయురాలి దాడి కారణంగా ఆరేళ్ల బాలుడు ప్రణ య్ తేజ్ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన ఆయన, చిన్నారి మృతికి కారణమైన బాధ్యులతో పాటు సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రణయ్ తేజ్ తల్లిదండ్రులకు తన ప్రగాఢ సంతాపాన్ని 'తెలి యజేస్తూ వారికి కలిగిన తీరని లోటును ఎవరూ పూ డ్చలేరని, ఈ కష్టసమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉ ంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

# రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

**వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం**

**ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ:** అమెరికా ట్రెజరీ బాండ్ దిగుబడులు తగ్గడం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో దేశీయంగా బంగారం ధరలు భారీ పెరుగుదల నమోదు చేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై మార్కెట్ అంచనాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,270గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.4300 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,46,000గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.3950 మేర పెరిగింది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలోకు రూ.10 వేల మేర పెరుగుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది.

# మహిళ కడుపులో గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్

**ప్రసవం కోసం వెళ్లిన సమయంలో నిర్లక్ష్యంగా సర్జరీ**

**ముంబై :** ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లిన 19 ఏళ్ల మహిళకు డాక్టర్ల నిర్లక్ష్యం శాపంగా మారింది. ఆపరేషన్ చేసిన తర్వాత ఆమె కడుపులోనే గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్ వదిలేసి కుట్టేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది. తీవ్ర కడుపునొప్పి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించింది. వడ్వాణి గ్రామానికి చెందిన సంధ్య ఆగస్టు 1న ప్రసవం కోసం బీడ్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. అదే రోజు సాయంత్రం ఆమెకు ఆపరేషన్ చేశారు. నాలుగు రోజుల తర్వాత ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన కొద్దిరోజులకే ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. మహిళ ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన స్కానింగ్‌లో ఆమె కడుపులో ఏవో వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. రిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను పుణెలోని సాసూన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరోసారి శస్త్రచికిత్స నిర్వహించి, ఆమె కడుపులో ఉన్న గ్లౌజులు, పేపర్ వైప్స్ ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించారు. తన భార్య పరిస్థితికి మొదటి ఆపరేషన్‌లో జరిగిన నిర్లక్ష్యమే కారణమని సంధ్య భర్త సూరజ్ గైక్వాడ్ ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

# పాకిస్థాన్‌లో దారుణ ఘటన

**యూట్యూబర్ ను కాల్చి చంపిన దుండుగులు**

**లాహోర్ :** పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ టిక్‌టాకర్, యూట్యూబర్ షమ్నా బీబీ దారుణ హత్యకు గురయ్యారు. 28 ఏళ్ల ఈ యువతికి టిక్‌టాక్‌లో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆగస్టు 14న టాక్సిలా నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షమ్నా తన సోదరుడు, సోదరితో కలిసి కారులో వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కాల్పులు జరిపారు. మృతురాలి తండ్రి ఫజల్ సాహిబ్‌జాదా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. కాశిఫ్ అనే వ్యక్తి షమ్నాకు ఫోన్ చేసి ఇంటి నుంచి బయటకు రావాలని చెప్పాడు. దీంతో ఆమె తన చెల్లి, తమ్ముడితో కలిసి కారులో బయటకు వచ్చారు. కాసేపటికే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి షమ్నా ప్రయాణిస్తున్న కారును అడ్డగించారు. ఆ వెంటనే తుపాకీతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో షమ్నా బీబీ మెడలోకి బు÷-లలెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో షమ్నా బీబీ సోదరి అసీమా కూడా తీవ్రంగా గాయపడింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అయితే నిందితులకు షమ్నాబీబీకి సంబంధించిన సమాచారం అందించినట్లు అనుమానిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. హత్యపై రావల్పిండి పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షమ్నా బీబీ హత్యకు ఆమె నిర్వహిస్తున్న సోషల్ మీడియా కార్యకలాపాలు కారణం కాదని, ఆర్థిక వివాదమే కారణమై ఉండొచ్చని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కౌసర్, జావేద్ అలియాస్ షాహీన్‌తో షమ్నాకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని తండ్రి పోలీసులకు తెలిపారు. 2026 మార్చిలో టిక్‌టాక్ క్రియేటర్ సనా జావేద్ అనే యువతి కూడా ఇస్లామాబాద్‌లో ఇదే తరహాలో హత్యకు గురయ్యారు.

# రాష్ట్రంలో అధ్వాన్నంగా స్కూళ్లు

**మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి : అభిజీత్ దీప్కే డిమాండ్**

**ముంబై :** మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని స్కూళ్లల్లో మౌలిక వసతుల సరిగా లేని వైనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం ప్రారంభించిన స్కూల్ ఠీక్ కరో కార్యక్రమంలో భాగంగా తాజాగా ఆయన లాతూర్ జిల్లాలోని ఉజనీ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్‌ను సందర్శించారు. స్కూళ్లల్లో సరైన తరగతి గదులు, బెంచీలు, టాయిలెట్లు, స్కూళ్లకు వెళ్లేందుకు భద్రమైన రోడ్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని స్కూళ్లల్లో పిల్లల పరిస్థితి జంతువుల కంటే దారుణంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి మంచీ చేయలేని రాజకీయ నాయకులకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వాళ్లు ప్రజాప్రతినిధులు అయ్యాక హెలికాప్టర్లలో తిరుగుతారని ఓటు వేయాలా అని ప్రశ్నించారు.

# క్రికెట్ ప్రసారాల్లో కొత్త విప్లవం

## ఫిఫా టెక్నాలజీతో ఇండియా-ఆఫ్ఘన్ సిరీస్!

భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగబోయే టీ20 సిరీస్, క్రికెట్ ప్రసారాల చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఈ సిరీస్‌ను, ఐటీవలి ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ తరహాలో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రసారం చేసేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సిరీస్ ప్రసార హక్కులను దక్కించుకున్న ఐటీడబ్ల్యూ యూనివర్స్ సంస్థ, మునుపెన్నడూ లేని విధంగా వీక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతోంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఈ సిరీస్ ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత స్టెబిలైజ్డ్ కెమెరాలు, వాల్యూమెట్రిక్ ఫ్రీ-వ్యూపాయింట్ టెక్నాలజీ, అత్యాధునిక స్పైడర్‌క్యామ్, అల్ట్రా-మోషన్, సినిమాటిక్ స్టోరీ టెల్లింగ్ వంటి ఫీచర్లను తొలిసారిగా ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో ప్రవేశపెట్టనున్నారు. వీటికి అదనంగా క్విడిచ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ రూపొందించిన 'స్పాటియో' సిస్టమ్‌ను కూడా ఉపయోగించనున్నారు.






ఈ టెక్నాలజీ సాయంతో డ్రోన్ ఫీడ్‌పై ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్రాఫిక్స్‌ను జోడించి, ఆటగాళ్ల కదలికలను రియల్ టైంలో ట్రాక్ చేయవచ్చు. దీని ద్వారా ఫీల్డ్ ప్లేస్‌మెంట్, వ్యూహాలను చాలా వినూత్నంగా చూపించే అవకాశం ఉంటుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు జేమీ ఓక్‌ఫోర్డ్ దర్శకత్వం వహించనున్నారు. ఆయన 2002 నుంచి ప్రతి ఫిఫా ప్రపంచకప్‌లో పనిచేయడమే కాకుండా 2014 ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్‌కు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించారు. "ఒక ద్వైపాక్షిక సిరీస్‌ను పూర్తిస్థాయి ఫిఫా ప్రపంచకప్ ప్రసార ప్రమాణాలతో నిర్మించడం ఇదే తొలిసారి. ప్రపంచకప్ ఫైనల్స్‌కు పనిచేసిన నిపుణులే ఈ సిరీస్‌కు పనిచేస్తారు" అని ఐటీడబ్ల్యూ యూనివర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. "ప్రేక్షకులకు మైదానంలో అత్యుత్తమ సీటులో కూర్చున్న అనుభూతిని అందించడమే మా లక్ష్యం" అని సంస్థ వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ స్పష్టం చేశారు. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్ సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నింటికీ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదిక కానుంది. కాగా, ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ జట్టు అధికారిక ఆతిథ్య జట్టుగా వ్యవహరిస్తుండటం విశేషం.

# ఇంట్లో కూకాబుర్రా బంతితో సాధన

## గాలేలో సుతార్ 'మాస్టర్‌క్లాస్' వెనుక సీక్రెట్ ఇదే!

శ్రీలంకపై తొలి టెస్టులో భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ అదరగొట్టాడు. తన రెండో టెస్టులోనే ఏకంగా 10 వికెట్లు పడగొట్టి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ అద్భుత ప్రదర్శన వెనుక ప్రత్యేకమైన ప్రణాళిక ఉంది. శ్రీలంక పరిస్థితులకు త్వరగా అలవాటు పడేందుకు ఇంట్లోనే కూకాబుర్రా బంతితో సాధన చేసినట్లు సుతార్ వెల్లడించాడు. గాలేలో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో శ్రీలంకను ఓడించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయానికి సుతార్ బౌలింగ్ ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో సుతార్ 55 పరుగులు ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. మ్యాచ్‌లో మొత్తంగా 101 పరుగులకు 10 వికెట్లు సాధించాడు. రెండో టెస్టు ఆడుతున్న 22 ఏళ్ల సుతార్‌కు ఇది అద్భుతమైన ప్రదర్శన. ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్ తర్వాత తన దృష్టంతా కూకాబుర్రా బంతికి అలవాటు పడటంపైనే పెట్టినట్లు సుతార్ తెలిపాడు. నెట్స్‌లోనే కాకుండా ఇంట్లో కూడా ఆ బంతితో సాధన చేశానని చెప్పాడు. "క్రికెట్‌ను నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. రోజురోజుకూ మెరుగుపడటమే నా లక్ష్యం. శ్రీలంక సిరీస్‌కు ముందు వీలైనంత ఎక్కువగా కూకాబుర్రా బంతితో ప్రాక్టీస్ చేశా. ఇంట్లో, నెట్స్‌లో సాధన చేశా. ఇన్‌హౌస్ గేమ్స్‌పైనా దృష్టి పెట్టా" అని సుతార్ చెప్పాడు. టెస్టుకు 10 రోజుల ముందే భారత జట్టు శ్రీలంకకు చేరుకోవడం తనకు బాగా ఉపయోగపడిందని సుతార్ తెలిపాడు. అక్కడి వాతావరణం, పిచ్ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు ఆ సమయం ఎంతో దోహదపడిందన్నాడు. గాలే పిచ్‌పై సహనం చాలా




అవసరమని సుతార్ చెప్పాడు. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌తో కలిసి బౌలింగ్ వ్యూహంపై చర్చించినట్లు తెలిపాడు. కొత్తగా క్రీజులోకి వచ్చే బ్యాటర్లకు ఈ పిచ్‌పై పరుగులు చేయడం కష్టమని తెలుసుకుని ఓపిగ్గా బౌలింగ్ చేశానని వివరించాడు. తన 10 వికెట్ల కంటే జట్టు విజయం సాధించడమే ఎక్కువ సంతోషాన్ని ఇచ్చిందని సుతార్ అన్నాడు. సిరీస్‌ను విజయంతో ప్రారంభించడం జట్టుకు మంచి ఊపు తెచ్చిందని చెప్పాడు. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి జరగనుంది. తొలి టెస్టులో చూపించిన జోరును కొనసాగించాలని సుతార్ ఉత్సాహంగా ఉన్నాడు.

# వివాదంలో బీసీసీఐ చీఫ్

## పుట్టిన తేదీపై ఫోర్జరీ ఆరోపణలు

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు మిథున్ మన్హాస్ వివాదంలో చిక్కుకున్నాడు. జూనియర్ స్థాయి క్రికెట్‌లో ప్రయోజనం పొందేందుకు తన పుట్టిన తేదీని తారుమారు చేశారనే ఆరోపణలపై అతడు ప్రాథమిక పోలీసు విచారణను ఎదుర్కొంటున్నాడు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని జమ్మూలోని ఒక స్థానిక కోర్టు పోలీసులను ఆదేశించింది. జమ్మూ కశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ మాజీ గౌరవ సంయుక్త కార్యదర్శి సుదర్శన్ మెహతా దాఖలు చేసిన ఫిర్యాదుపై సబ్ జడ్జి సందీప్ సింగ్ సేన్ ఈ ఆదేశాలు జారీ చేశారు. నౌబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రాథమిక విచారణ జరిపి, 2026 సెప్టెంబర్ 3లోగా నివేదిక సమర్పించాలని కోర్టు పేర్కొంది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) ప్రకారం, ఏదైనా కాగ్నిజబుల్ నేరం నమోదు చేయడానికి ముందు ప్రాథమిక విచారణ అవసరమని మేజిస్ట్రేట్ స్పష్టం చేశారు. అయితే, ఈ ఆదేశాలను నేరం రుజువైనట్లుగా భావించరాదని ఆయన వెల్లడించారు. ఫిర్యాదుదారు సుదర్శన్ మెహతా తన ఫిర్యాదులో, మన్హాస్ రెండు వేర్వేరు పుట్టిన తేదీలను ఉపయోగించారని ఆరోపించారు. జమ్మూలోని మహారాజా హరి సింగ్ అగ్రికల్చర్ కాలేజియేట్ స్కూల్ రికార్డుల ప్రకారం అతడి పుట్టిన తేదీ 1977 డిసెంబర్ 9 కాగా, ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వెబ్‌సైట్‌లో 1979 అక్టోబర్ 12గా ఉందని పేర్కొన్నాడు. ఈ వయస్సు వ్యత్యాసం కారణంగానే అతడు సబ్-జూనియర్, జూనియర్ జాతీయ టోర్నమెంట్లలో ఆడేందుకు అర్హత సాధించారని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్ నుంచి బీసీసీఐ



అధ్యక్షుడిగా ఎన్నికైన మొదటి వ్యక్తిగా మిథున్ మన్హాస్ గుర్తింపు పొందాడు. అతడు 2025 సెప్టెంబర్‌లో ఈ పదవిని చేపట్టాడు. గతంలో మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌గా జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుతం ఇవి ఆరోపణల దశలోనే ఉండగా, పోలీసుల ప్రాథమిక విచారణ తర్వాతే తదుపరి చర్యలపై స్పష్టత రానుంది.

## సచిన్ కంటే కోహ్లీనే శక్తివంతమైన ప్లేయర్: డివిలియర్స్

సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. విదేశీ మైదానాల్లో, ముఖ్యంగా కఠినమైన టెస్టు పరిస్థితుల్లో భారత ఆధిపత్యం చెలాయించడంలో విరాట్ కోహ్లీ పాత్రే అత్యంత కీలకమని స్పష్టం చేశాడు. విదేశీ గడ్డపై జరిగిన టెస్టుల్లో సచిన్ టెండూల్కర్ కంటే కూడా విరాట్ కోహ్లీనే మరింత మెరుగైన, శక్తివంతమైన బ్యాటర్‌గా నిలిచాడని ప్రశంసించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన డివిలియర్స్.. ఆసియా వెలుపల స్వింగ్, తీవ్రమైన బౌన్స్ ఉండే పిచ్‌లపై ఆసియా బ్యాటర్లు కూడా తడబడే బాధ రాణించగలరని ప్రపంచానికి మొదటగా చూపించింది సచిన్ టెండూల్కర్ అని కొనియాడాడు. అయితే సచిన్ వేసిన ఆ బలమైన పునాదిని అందుకుని, విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన స్థాయిని మరో రేంజ్‌కు తీసుకెళ్లి ఆధిపత్యం చలాయించేలా చేసింది మాత్రం కోహ్లీనే అని తేల్చి చెప్పాడు. సచిన్, విరాట్ వంటి దిగ్గజాలు నిర్మించిన ఈ బాటలోనే నేటి తరం యువ ఆటగాళ్లు నడుస్తున్నారని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్ వంటి అత్యుత్తమ సాంకేతిక కలిగిన బ్యాటర్లు విదేశాల్లో సాధించే సెంచరీలను కేవలం వంద పరుగులకే పరిమితం చేయకుండా 180 ప్లస్ భారీ స్కోర్లుగా మలచడంపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సూచించాడు.

# భారత్ నా రెండో ఇల్లు

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ షేన్ వాట్సన్

ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ భారత్‌ను తన రెండో ఇల్లుగా అభివర్ణించాడు. సొంత దేశం ఆస్ట్రేలియా కంటే భారత్‌లోనే తనకు అత్యధిక ప్రేమాభిమానాలు, మద్దతు లభించాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సిడ్నీలోని భారత కాన్సులేట్ నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా వాట్సన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్‌లో క్రికెట్‌ను ఆరాధించే వారి సంఖ్య ఆస్ట్రేలియా కంటే ఎంతో అధికమని షేన్ వాట్సన్ పేర్కొన్నాడు. "భారత్‌లో నన్ను ఎవరూ పెద్దగా విమర్శించలేదని భావిస్తున్నాను. అక్కడ నాకు




ఎప్పుడూ లభించే మద్దతు మరువలేనిది. ఆస్ట్రేలియాలో రాణించినప్పుడు ప్రశంసలు దక్కేవి, కానీ విఫలమైనప్పుడు విమర్శలు తప్పేవి కావు" అని వివరించాడు. భారత్‌తో పాటు ఇక్కడి ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌పై భారత్ చెరగని ముద్ర వేసిందని కొనియాడాడు. తాను 19 ఏళ్ల ప్రాయంలో తొలిసారి భారత్‌ను సందర్శించానని, అప్పటి నుంచి ఈ దేశం సాధిస్తున్న అద్భుత ప్రగతిని నిశితంగా గమనిస్తున్నానని వాట్సన్ గుర్తు చేసుకున్నాడు. తనకు భారతీయ శాఖాహార వంటకాలంటే ఎంతో మక్కువని కూడా వెల్లడించాడు. 2008లో ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), తన కెరీర్ కీలక దశలో ఉన్నప్పుడు ఒక అద్భుతమైన వేదికను కల్పించిందని కృతజ్ఞత చాటుకున్నాడు. కాగా, వాట్సన్ ఐపీఎల్‌లో 2008 నుంచి 2020 వరకు రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే.

# ప్రపంచ బ్యాడ్మింటన్ సింధు,

## లక్ష్యసేన్‌కు నిరాశ

న్యూఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ సంచలనం ఆయుష్ శెట్టి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లగా, మేటి ఆటగాడు లక్ష్యసేన్ అనూహ్య ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు అద్భుత ప్రదర్శన కనబరిచింది. కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌ను 21-16, 21-17 తేడాతో కేవలం 35 నిమిషాల్లోనే ఓడించి విజయం సాధించింది. తొలి గేమ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన సింధు, రెండో గేమ్‌లో ఒక దశలో 9-12తో వెనుకబడినప్పటికీ.. వెంటనే పుంజుకుని మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అయితే, పురుషుల సింగిల్స్‌లో భారత శిబిరానికి నిరాశ ఎదురైంది. అమెరికా ఆటగాడు గారెట్ టాన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో లక్ష్యసేన్ 21-19, 19-21, 17-21 తేడాతో ఓటమి పాలయ్యాడు. గంటా 13 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్ గెలిచినప్పటికీ, లక్ష్యసేన్ ఆ తర్వాత అదే జోరును కొనసాగించలేకపోయాడు. మరోవైపు, యువ ఆటగాడు ఆయుష్ శెట్టి తన విజయయాత్రను కొనసాగిస్తున్నాడు. శ్రీలంక ఆటగాడు దుమింద అబేవిక్రమను 21-8, 21-10 తేడాతో కేవలం 26 నిమిషాల్లోనే చిత్తుచేసి రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీకి వాకోవర్ లభించగా, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల జోడీ మూడో రౌండ్‌కు చేరుకుంది. ఇక మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది.






## ఎరుపెక్కిన బుట్టబొమ్మ వయ్యారం

బుట్టబొమ్మ- పూజా హెగ్డే గ్లామర్, స్టైల్ కంటెంట్ గురించి పరిచయం అవసరం లేదు. నేటితరంలో జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటున్న మేటి కథానాయిక. ఫ్యాషన్ సెన్స్ పరంగాను అందనంత ఎత్తులో ఉంది. తాజాగా ఈ బ్యూటీ ధరించిన ఎరుపు రంగు డిజైనర్ చీరలో తన అందచందాలను వర్ణించడానికి కుర్రకారు పోయెట్రీకి అలవాటు పడుతున్నారు. బహుశా కాళిదాసే మళ్లీ పుట్టుకురావాలేమో అనిపించేలా ఆ అందం అంతగా యూత్ ని ఆకర్షిస్తోంది. పూజ అందాన్ని వంద రెట్లు ఎలివేట్ చేయడానికే ఈ ప్రత్యేక డిజైనర్ డ్రెస్ ని రూపొందించారని ఎవరైనా అంగీకరించాల్సిందే. ఈ స్పెషల్ రెడ్ హాట్ డిజైనర్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఈ అద్భుతమైన గ్లామరస్ పోస్ట్‌కు వెనుక ఒక ప్రత్యేకమైన వేడుక కూడా ఉంది. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో -పబ్లిక్ అడ్వొకేట్ ఫర్ ది సిటీ ఆఫ్ న్యూయార్క్- ద్వారా తనకు అరుదైన పురస్కారం- గౌరవం దక్కిన సందర్భంలో పూజా హెగ్డే ఈ రెడ్ శారీ లుక్‌లో మెరిసారు. ఈ అవార్డు అందుకోవడంపై తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. లభించిన గౌరవానికి వినమ్రంగా కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇకపై మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతానని పూజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు.

## 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.






## తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ

### ఫోటోను షేర్ చేసిన రష్మిక మందన్నా

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు. అంతేకాకుండా, ఈ అందమైన ఫోటోను తన సతీమణి, ప్రముఖ నటి రష్మిక మందన్న తీశారంటూ ఆమెకు ప్రత్యేకంగా క్రెడిట్ ఇవ్వడం విశేషం. ఈ దంపతుల అన్యోన్యతను చూసి అభిమానులు మురిసిపోతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విజయ్, రష్మిక జోడీ ఆన్ స్క్రీన్‌పై కూడా మరోసారి సందడి చేయడానికి సిద్ధమవుతోంది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పీరియాడికల్ డ్రామా 'రణబాలి' చిత్రంలో ఈ రియల్ లైఫ్ కపుల్ ఆన్ స్క్రీన్‌పై జంటగా నటిస్తున్నారు.



## గ్లామర్ డోస్ ఓవర్ లోడెడ్

షాలినీ పాండే.. అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని కుర్రకారు డ్రీమ్ గర్ల్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఈమెకు ఇది తొలి తెలుగు చిత్రం అయినా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, షాలిని పాండే కెమిస్ట్రీ కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా రౌడీ హీరోకి స్టార్ స్టేటస్ ను అందించిందని చెప్పవచ్చు. అలాంటి ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న షాలిని పాండే మహానటి సినిమాలో కూడా కీలకపాత్ర పోషించింది. కెరియర్ తొలినాళ్లలో సాంప్రదాయంగా నిండుగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్న షాలినీ పాండే.. ఎన్టీఆర్ కథానాయకుడు, 118 , ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం ఇలా పలు చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరించింది. ఇకపోతే తెరపై చాలా సాంప్రదాయంగా కనిపిస్తూ అందరిని మెప్పిస్తున్న ఈమె సోషల్ మీడియాలో మాత్రం టూ గ్లామర్ గా కనిపిస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది.. చిట్టి పొట్టి బట్టలతో గ్లామర్ వలకబోస్తూ సోషల్ మీడియాలో మంట రాజేస్తోంది అని చెప్పవచ్చు. అందులో భాగంగానే తాజాగా సెల్ఫీ ఫోజులతో కిర్రాక్ లుక్ తో కుర్ర కారు గుండెల్లో సెగలు పుట్టించింది. బ్లాక్ స్లీవ్ లెస్ మినీ క్రాప్ టాప్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్ లో షార్ట్ టాప్ ధరించి గ్లామర్ అందాలను హైలెట్ చేసేలా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ముఖ్యంగా సెల్ఫీ ఫోజులు ఇస్తూ పంచుకున్న ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈమె ఫోటోలు చూసి నెటిజన్స్ రకరకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గ్లామర్ ఓవర్ లోడెడ్ అన్నట్టుగా షాలిని పాండే షేర్ చేసిన ఈ ఫోటోలు మాత్రం తెగ వైరల్ అవుతున్నాయి అనడంలో సందేహం లేదు.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342